# నిప్పుతో చెల్గాట!

రచన :
శ్రీ పప్పు చిట్టివాసు.

*************************************************************************

నాకు గాని చుట్టుపక్కల వారికి గాని ప్రాణ హక్కు లేదు. రాలేదు మృత్యువు. దానికి లేత ముదరా ఒకటే. తీసుకుపోయినా మరచిపోయినా ఎదురు లేదు.

ఎదురు లేని మృత్యువు యెదురు రాక పావని పండిపోయింది. పదేళ్లుగా యెండిపోతోంది. ఆ వూరు నలభై యేళ్ళనుంచి పావని నెరుగును. పరమపావని, నిజంగా పావని అది ఆ వూరివారి తిరుగులేని నమ్మకం.

పుట్టి బుద్ధెరిగిన వూరిలో పతితగా పట్టుబడింది. జారిన కాలుతో చనిపోలేకపోయింది' ఎరిగిన వారెవ్వరికంటా పడి బ్రతలేకపోయింది'

మారుమూల పల్లెదారి తప్పి చేరింది. కనికరించని తనవారెవ్వరు తనకు లేరంది.

నిండు జవ్వని పావని. తన మనసు కుక్కుట్టుకుంది. కడుపు కక్కుర్తి తీరలేదు. ఆకలి పులలకు మేకల మందై జీవితం బలిచేయకూడదనుకొంది.

బ్రహ్మచారిణిల చరిత్రలు మాతృశ్రీ శారద సూక్తులు తన బ్రతుకులో పల్లవింపజేసుకొంది. తెరపినపడింది.

*    *    *

హఠాత్తుగా ఆనందం అవూహొచ్చాడు. మళ్ళా తన జీవిత పథంలో ధూళి గాలి రేగినట్టయింది. జల్లులకు చల్లారదా ధూళి. సుడిగాలితో వీచుతోంది. జడివాన కురవాలి.

పావని యవ్వనం తనువు మరపించింది. ఆనందం అవధులు దాటింది. ఎందుకు వెళ్ళిందో అమ్మాయి వాళ్ళతో తీర్థానికి మంచి జాత్రే! రాత్రి వేడుకల కండకుండా పోవలసింది. పది మందితో పాటే పాను. వెన్నెల రాత్రి వేడుకల నిండు. ఆడా మొగా స్త్వైర విహారం. చెట్టు పుట్ట నీడనిచ్చి కీడు తీస్తున్నాయి.

భయ మెరుగని పావని అటు వెళ్ళింది. నిండైన విగ్రహం కమ్మని సువాసనలు మైకమిచ్చాయి. పొరపాటే!! కూడదు చీ! ఛాంగ కూడదు!!

చేయి చేయి కలిశా యెందుకో! పెనవేసుకునే పీడ కలేమిటో!!

ఎవరి కంటా పడలేదు కదా ఎవరు మీరు. అసలిదేం అవుతుంది. తెలివితేట బొత్తిగా కొరగాకుండా పోయాయి...

ఒక్క జడ లెరుగని పని - దానిని దాచడానికి యెన్ని వెధవ పనులు. అమ్మయేం చెప్పినా, నాన్న యెన్ని కొట్టినా, తప్పు తన్మయత్వంలో జరిగింది. మగజాతిని పాతిపెట్టినా ఆడజాతిని అగ్ని ఆహుతి చేసినా-నాకు జరిగేదేమిటి?

*    *    *

పుట్టింట తొలగి మెట్టినింట వెలగడం ఆడ బ్రతుకు. పుట్టింట చనిపోయిందని మెట్టినిల్లు కరిగి పోతే!! చచ్చి బ్రతుకుదామని దారి పట్టింది. మగజాతిమీద తరగని యీర్ష్య జాలితో దాచుకుంది.

ఆ వూహొచ్చిన క్రొత్తలో తలగలవాళ్ళు వలలు వేశారు. తప్పక పడతాను, తరువాత ఏముంది. అది చెప్పడంలో కలసొచ్చినవన్నీ అన్నయ్య వరసలే-ఆ తరువాత తరువాత అమ్మగారైంది పావని.

నిత్యకృత్యాలలో ఆహార నియమాలలో ఆచరణ యోగ్యతలో మంచి విశ్వాసాన్ని పొంది అందరికీ అందజేసింది. ప్రార్థనామంది

రము వెలసింది. అనేకమంది నామసంకీర్తనలు చేస్తారు. ఆ మందిర ప్రాంగణంలో ఆ అమ్మ సన్నిధిలో 'హాయి' ఆత్మకెంలో దగ్గర.

పెద్దా పిన్నా నిత్య తీర్థవాసులే. వేలాది మంది విన్నవించుకున్నవి వినేది, పావని వారి కిచ్చే మనశ్శాంతి మాటలకు దొరకనిది. అనుభవం ఆమెకిచ్చిన వరం.

ఆనందరావు కావూరుకు క్రొత్త ఉద్యోగి. పావని చరిత్ర ప్రత్యక్ష ప్రకరణం ఆ నోట ఆ నోట విన్నాడు. వ్యాధిగ్రస్తుడు అది వంశానికే సంకెళ్ళట ముదురుతే! అదే బేమరు అమ్మ పాదాలపై వైచింది ఆనందాన్ని.

ఆ తల్లి కళ్ళు తెరచి 'ఆనందానికి తొలి కానుక కుడియెడమలకొకటే' ధిక్కరిస్తే నమసి పోయేది, వెక్కిరిస్తే వెనలిపోయేది కానే కాదు. ఆనుకుంటే అమృతరసం, చీమకుంటే చీము రక్తం...ఆనందానికి ఆమె వెన్నెల మొఖం ఎక్కడో చూచినట్టులయినది. వెన్ను పొడిచినట్టయినది.

కళ్ళ కావరం కరగదా, కాళ్ళు చేతులు నిలువవా? తన నెరుగని తల్లిని తా నెరిగినది కష్టరోగ ప్రధానమే నిబ్బతో చెర్లాట!


# వైశ్యా బ్యాంకులో

## ఏ సొమ్మూ హెచ్చురేటు వడ్డీని ఆర్జిస్తుంది.

| డిపాజిట్ కాలపరిమితి. | | నామసరి వడ్డీ రేటు. |
|---|---|---|
| 15 రోజులనుంచి 45 రోజులు | ... | 3% |
| 46 రోజులనుంచి 90 రోజులు | ... | 3½% |
| 91 రోజులు అంతకుమించి అయితే 6 నెలలలోపు | ... | 5¼% |
| 6 నెలలు అంతకు మించి అయితే 9 నెలలలోపు | ... | 5¾% |
| 9 నెలలు అంతకుమించి అయితే 1 సం. రం. లోపు | ... | 6½% |
| 1 సం. రం. అంతకుమించి అయితే 2 సం. రం. లోపు | ... | 7% |
| 2 సం. రాలు అంతకు మించి అయితే 3 సం. రాల సహా వరకు | ... | 7¾% |
| 3 సం. రాల పైన అయితే 5 సం. రాల సహా వరకు | ... | 8½% |

మత. విద్యా. ధార్మిక సంస్థలు పగ్గెరాల డిపాజిట్ల పై ½% హెచ్చు.

## ది వైశ్యా బ్యాంక్ లి.

స్థాపితం: 1930.
ఆర్. ఓ. ఎవెన్యూ రోడ్, బెంగుళూరు-560002
యం. ఆర్. ఆర్య, ఛైర్మన్.